# వస్తున్నాం.. లింగమయ్యా

- వైభవంగా ప్రారంభమైన సలేశ్వర ఉత్సవాలు
- మొదటి రోజు తెలంగాణ యాత్రకు క్యూ కట్టిన జనం
- మారుమోగిన లింగమయ్య నామాస్మరణ
- భక్తుల కోసం ఆర్ డబ్ల్యూఎస్ ద్వారా తాగునీటి వసతి



లింగమయ్య దర్శనం బారులు తీసిన భక్తులు

**లింగాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** తెలంగాణ అమర్‌నాథ్ యాత్రగా ప్రసిద్ధి గాంచిన సలేశ్వరం లింగమయ్య ఉత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభ మయ్యాయి. పున్నమి ముందురోజు మది నిండా లింగమయ్యను స్మరించు కుంటూ వేలాది మంది భక్తులు నల్లమల అటవీ బాట పట్టారు. వస్తున్నాం.. లింగమయ్య అంటూ దట్టమైన అడవీలో లోయలు,గుట్టలు దాటుకుంటూ సాహస యాత్రలో ఉత్సాహంగా ముందుకు కదిలారు. గతంతో పోల్చితే మొదటి రోజు శుక్రవారం భక్తుల తాకిడి పెద్దగా కన్పించలేదు. మండుతున్న ఎండలో వేళల్లో ప్రయాణం చేయలేకపోవడం ఒకటైతే అటవీశాఖ రాత్రివేళల్లో భక్తులకు అనుమతించకపోవడం,మరో కారణంగా చెప్పవచ్చు. మరోవైపు 5 రోజుల జాతరను 3 రోజులు కుదించడం. రాత్రి సమయంలో భక్తులను అను మతించకపోవడంతో సలేశ్వరం లింగమయ్య దర్శించుకొనేందుకు భక్తులు పగలే బారులు తీశారు. చెంచు పూజారులు లింగమయ్యను గిరిజనులే సాంప్రదాయంగా ప్రత్యేక పూజలు చేశారు. ఇరుకైన కొండ,కోనలో నడుమ సాగిస్తూ, సలేశ్వరం జలపాతం వద్ద పర్యాటకులు స్నానాలు ఆచరించి లింగమయ్యను దర్శించుకుంటారు.

**అన్నదానం.. తాగునీటి వసతి..**

సలేశ్వరం వచ్చే భక్తుల కోసం మోకాళ్ళ కురువ,అప్పాయిపల్లి,గిరిజన గుడా రాల వద్ద స్వచ్ఛంద సంస్థలు,దాతలు ఏర్పాటుచేసిన అన్నదానం,చలి వేంద్రా లు భక్తులను ఆదుకుంటున్నాయి. అల్పాహారం మొదలుకొని మధ్యా హ్నం, రాత్రిసమయంలో భోజనాలు,అంబలి,మజ్జిగ,తాగునీటి సౌకర్యాలు కల్పిస్తు న్నారు. అలాగే ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ ఆధ్వర్యంలో తాగునీటి ఏర్పాటు చేశారు. ఫరహాబాద్ చెక్ పోస్ట్ పుల్లాయిపల్లి,బేస్‌క్యాంప్, రాంపూర్ పెంట, మోకా ళ్ళ కుర్వలింగాల మండలంలోని అప్పాయిపల్లి గిరిజన గుడారాల వద్ద భక్తుల కోసంకుళాయి మాదిరిగా వాటర్ పట్టుకొవడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు, వాటర్‌ట్యాంకర్ల ద్వారా నీటివసతి కల్పించారు.అదేవిధంగా దాతలు ఏర్పాటు చేసిన ఉచితభోజనాలతో పాటు నీటిసరఫరా చేస్తున్నారు.సలేశ్వరం లింగమ య్య సన్నిధికి వచ్చే భక్తుల కోసం మూడు రోజుల పాటు తాగునీరు అందు బాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు డీఈ హేమలత తెలిపారు.

## వడ దెబ్బతో ఉపాధి హామీ కూలి మృతి

**మహ్మదాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** వడ దెబ్బతో ఉపాధి హామీ కూలీ మరణించిన ఘటన మహ్మదాబాద్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మహ్మదాబాద్‌కు చెందిన మాలజయమ్మ (55) గత మూడు వారాలుగా గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్తుంది. గురువారం నీరసంగా ఉందంటూ కూలీలకు తెలిపింది. రెక్కాడితే డొక్కాడని కుటుంబం కావడంతో శుక్రవారం ఉదయం యధావిధిగా ఉపాధి పనులకు వెళ్ళింది. నీరసంతో కింద పడి మరణించింది. జయమ్మకు భర్త జయ ప్రకాష్,ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. వారిది పేద కుటుంబం కావడంతో ప్రభుత్వం ఆదుకోవా లని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు పూర్తిచేసేందుకు మిగిలిన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో భూసేకరణ, భూ నిర్వాసితుల పునరావాస ఏర్పాట్లపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బుద్ధారం పెద్ద చెరువు, గణప సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సంబంధించిన భూసేకరణ పై ప్రధానంగా చర్చించారు. బుద్ధారం పెద్ద చెరువుకు సంబంధించిన 11.57 ఎకరాల భూమికి వారం రోజుల్లో అవార్డ్ పాస్ చేయాలని అనంతరం వెంటనే ధరణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. చెరువు లోపల అవసరమైన 205 ఎకరాల స్థలానికి సంబంధించి 109 ఎకరాలకు త్వరలో అవార్డ్ పాస్ చేయాలని మిగిలిన 96 ఎకరాలకు సర్వే చేయించాలని ఆర్డీఓ ను ఆదేశించారు. సర్వే అనంతరం గ్రామ సభ ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. గణప సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సంబంధించి సర్వే పూర్తి అయిన 18 ఎకరాలకు, మరో 388 ఎకరాల స్థలానికి అవార్డ్ పాస్ చేయించాలని, ఇరిగేషన్ శాఖ తరపున వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. మిగిలిన 197 ఎకరాలకు సర్వే చేయించాల్సిందిగా సూచించారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు వేగవంతంగా జరగాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు డి.కేశవరావు మిగతా డీఈలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముల అడుగుజాడల్లో నడుద్దాం : ఎమ్మెల్యే



పూలే జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**మక్తల్, ఏప్రిల్ 11ప్రభాతవార్త:** దేశంలోని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహాత్ముల అడుగుజాడల్లో మనమంతా కలిసి నడుద్దామని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పేర్కొ న్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భం గా శుక్రవారం మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రీహరి ఆధ్వర్యం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రవికుమార్, నాయకులు గొల్లపల్లి నారాయణ, గడ్డం రమేష్, ఫయాజ్, వాకిటి శ్యామ్, కావలి ఆంజనేయులు, మందుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


# పూలే ఆశయాలను కొనసాగిస్తాం..

## మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



జ్యోతిబా పూలె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగిస్తా మని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం, పద్మావతి కాలనీలోని గ్రీన్ బెల్ట్‌లో గల ఫూలే విగ్రహా నికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి,అధికారులు, బి.సి.సంఘాల నా యకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇంట్లో ఒక్క మహిళ చదువుకుంటే ఆ ఇంట్లో మొత్తం విద్యావంతులు తయారవుతారని నమ్మిన వ్యక్తి పూలే అని ఆయన చెప్పారు. బ్రిటిష్ వారు పరిపాలిస్తున్న కాలంలోనే మన పిల్లలు చదువు కోవాలని తన సొంత డబ్బులతో పాఠశాలలు ఏర్పా టు చేసి ఉచితంగా మన పిల్లలకు విద్యను అందిం చారని, బడుగు బలహీన వర్గాలకు కూడా విద్యలో సమాన అవకాశాలు ఉండాలని భావించారని ఆయన తెలిపారు. విద్య మీద ప్రజా ప్రభుత్వం దృష్టి పెట్టిందంటే దానికి స్ఫూర్తి జ్యోతిబాపూలే అని ఆయన అన్నారు . ఆ రోజు బ్రిటిష్ వారు పాలిస్తు న్న కాలంలోనే చదువు అంటే ఎవరికి తెలియని సమయంలో మన పిల్లలు చదువుకోవాలని, ముఖ్యంగా మహిళలు చదువుకోవాలని ఎన్నో పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను అందించిన ఘనత పూలేది అని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు కూడా విద్యలో సమాన అవకాశాలు ఉండాలని చెప్పి, మొట్టమొదటగా బ్రిటిష్ వారిని ఒప్పించిన ఘనత మహాత్మ జ్యోతిబాపూలే చేశారని, కొన్ని లక్షల మంది మేధావులను తయారు చేసే ఆలోచన విధానానికి రూపకల్పన చేసిన మహనీయుడు జ్యోతిబాపూలే అని ఆయన చెప్పారు. అంబేద్కర్ కూడా జ్యోతిబాపూలేని కబీర్‌ని తమ గురువులుగా భావించి విద్యావ్యవస్థలో విద్యా విధానంలో జ్యోతిబాపూలే చూపిన మార్గంలోనే నడవాలని చెప్పి వారు జ్యోతిబాపూలే స్ఫూర్తితోనే రాజ్యాంగంలోని పీఠికలోని అంశాలను అంబేద్కర్ చేర్చడం జరిగిందని, ప్రపంచంలోనే అత్యంత గొప్ప రాజ్యాంగాన్ని రచించిన దానికి స్ఫూర్తి జ్యోతిబాపూలే ఆలోచన విధానం అని ఆయన అన్నారు. దాదాపుగా వందల సంవత్సరాల క్రితమే నైపుణ్య అభివృద్ధి అనేది ఎట్లా ఉండాలి అని చెప్పి ఒక ఆలోచన చేసిన వ్యక్తి, కులవృత్తుల నుంచి బయటికి వచ్చి స్కిల్ ట్రైనింగ్ తీసుకోవాలి అని చెప్పి ఆరోజు ఎన్నో పుస్తకాల ద్వారా రచనల ద్వారా వారు చెప్పారని, అలాగే విద్యలో బానిసత్వం ఉండకూడదని, ఆలోచనలో బానిసత్వం ఉండకూడదని, ఆలోచనలు ఉన్నతంగా ఉండాలి అని చెప్పి వారు రాసిన " గులాం గిరి" అనే సంపుటిలో చాలా స్పష్టంగా చెప్పారని, అందుకే ఈరోజు మేము జ్యోతిబాపూలే ఆలోచన విధానాన్ని అందిపుచ్చుకుని వారి ఆలోచనలకు అనుగుణంగానే మహబూబ్ నగర్ పట్టణంలో కావచ్చు, లేదా మహబూబ్ నగర్ జిల్లాలో కావచ్చు జిల్లా కలెక్టర్ సహకారం తోటి విద్య మీద దృష్టిపెట్టి పేద వర్గాలు, బడుగు బలహీన వర్గాల పిల్లలకు అత్యుత్తమమైన విద్యను అందించే కార్యక్రమంలో ఇప్పుడు ముందుకు పోతున్నామని ఆయన తెలిపారు, అంతేకాకుండా వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌ను లర్నింగ్ సెంటర్‌గా మార్పు చేసి, మున్సిపల్ కార్పొరేషన్ కు అప్పగించే జీవో ఈరోజు లేదా రేపో రాబోతుంది అని ఆయన తెలిపారు. దానికి ఫూలే అంబేద్కర్ లర్నింగ్ సెంటర్ అని నామకరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన,కుల వివక్షత, మహిళ విద్యకు కృషి చేసిన జ్యోతిబాపూలే మహనీయుడని అన్నారు .వారి త్యాగాల ఫలితంగానే సమాజంలో నేడు మార్పులు వచ్చాయని, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు ఈ సందర్భంగా బిసి స్టడీ సర్కిల్ లో శిక్షణ పొందిన నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన శ్రీకాంత్ గ్రూప్ 1లో ఎంపిక అయినందుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్‌పి వెంకటేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ఐఎన్టీయుసి రాములు యాదవ్, గంజి ఆంజనేయులు, ఏర్పుల నాగరాజు, అవేజ్, అజ్మత్ అలి, సల్మాన్, లింగం నాయక్, గోనెల శ్రీనివాస్, కిషన్ నాయక్, సామ్యూల్ దాసరి, నవనీత, చర్ల శ్రీనివాసులు, ఎరుక లి శ్రీనివాసులు, బిసి సంక్షేమ శాఖ అధికారి ఆర్ ఇం దిర, డిపిఆర్‌ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతానికి కృషి

- మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యక్రమంలో భాగంగా ఇస్తున్న ఉచిత శిక్షణ గురించి యువతకు సమాచారం ఇవ్వండి
- ఈ నెల 16నుంచి ఎస్సై పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు శిక్షణ తరగతులను ప్రారంభం
- ప్రతిరోజూ ఉదయం 9 గం.ల నుంచి సాయంత్రం 5 గం.ల వరకు శిక్షణ
- త్వరలో ఆర్పీలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** మహిళా సంఘాల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరం లో ఏర్పాటుచేసిన ఆర్పీల సమావేశానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడారు. శిల్పారామాన్ని అభివృద్ధి చేస్తున్నా మని,మీయొక్క చేతివృత్తులకు సంబంధించిన ఏవైనా వస్తు వులను అక్కడ విక్రయించుకోవచ్చు అని తెలిపారు. మహిళా సంఘాలసభ్యులకు ఎవరికైనా షాపులు కావాలంటే కమీషన ర్‌ను సంప్రదించాలని,షాప్స్‌కు సంబంధించిన విధివిధానాల ను తెలుసుకోవాలన్నారు.మీఅందరి సహకారంతో మేము వేస న తొలిఅడుగు విజయవంతం అయిందన్నారు. మహ బూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా సెంటర్‌లో మొదటి బ్యాచ్‌లో 240 మంది మహిళలు వివిధ ట్రేడ్‌లలో శిక్షణ పొందారని , 250 మందితో రెండో బ్యాచ్‌ను సైతం ప్రారంభించినట్లు ఆ యన చెప్పారు.గతంలో మీరు మహబూబ్‌నగర్ ఫస్ట్ నవర త్నాలు కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించినం దుకు మిమ్మల్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అన్నారు. రాష్ట్రప్రభుత్వం నుంచి త్వరలో వేలసంఖ్యలో ప్రభుత్వ ఉద్యో గాలకు నోటిఫికేషన్‌లు వస్తాయని,మనపిల్లలను హైదరాబాద్ లాంటి నగరాల్లో శిక్షణాసెంటర్లకు పంపించాలంటే చాలా ఆర్థి కభారం పడుతుందన్నారు. 90 రోజుల -మిగతా3లో..

## రైతులు సాగునీటి కొరతను ఎదుర్కొంటారు

**మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** కృష్ణా నదిపై ఏపీ చేపట్టిన ప్రాజెక్టుల మూలంగా తెలం గాణ రైతులు తీవ్ర సాగునీటి కొరతను ఎదుర్కొం టారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అ న్నారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో మాట్లాడారు. శ్రీశై లం కుడి మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు ఏపీ ప్ర భుత్వం చేపట్టడం వల్ల కెనాల్ సామర్థ్యం గణనీ యంగా 44,000 క్యూసెక్కుల నుండి 89,762 క్యూసెక్కులకు పెరుగుతునదని,కెనాల్ సామర్థ్యం పెరగడం వల్ల ఏపీ ప్రభుత్వం శ్రీశైలం జలాశయం నుండి ఎక్కువ నీటిని రాయలసీమ ఎత్తిపోతల పథ కం, ఇతర ప్రాజెక్టులకు తరలించే అవకాశం ఉందన్నారు. ఇది కృష్ణా బేసిన్‌లోని తెలంగాణ ప్రాజెక్టులకు నాగార్జునసాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు నీటి లభ్యతను తగ్గిస్తుందని తెలిపారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ (కెడబ్ల్యుడిటి 2) తీర్పు కృష్ణానది జలాల పంపిణీపై కీలకమైనదని,ఏపీ ప్రభుత్వం ఈ తీర్పు తెలంగాణకు అనుకూలంగా వస్తుందని భావిస్తూ, కెనాల్ లైనిం గ్ పనులను నిబంధనలకు విరుద్ధంగా చేపడుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మనుగడ ఏపీలోని టీడీపీ మద్దతు మీద ఆధారపడిన నేపథ్యంలో దానిని అవకాశంగా తీసుకుని ఏపీలోని చంద్ర బాబు ప్రభుత్వం జలదోపిడీకి పాల్పడుతుదని వివరించారు. కేంద్రం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేఆర్ ఎంబీ ఏపీ ప్రయత్నాలను నిలువరించడం లేదని, మరోవైపు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదన్నారు. ఇప్పటికే నాగార్జున సాగర్ కేంద్ర బలగాల ఆధీనంలోకి వెళ్లినా, శ్రీశైలం నుండి, నాగార్జున సాగర్ నుండి కేటాయింపులకు అదనంగా నీటిని కొల్లగొ డుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎ స్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి



మహాత్మ జ్యోతిబాపూలేకు నివాళులర్పిస్తున్న జిల్లా జిల్లా కలెక్టర్

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిరావు పూలే దం పతులకు భారతరత్న ఇవ్వాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని వనపర్తి జిల్లా కలెక్టరే ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన హాజరై ఆ మహనీ యునికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రాచాల మాట్లాడుతూ సా మాజిక ఉద్యమాలకు మార్గదర్శి, వివక్షలపై పోరాడి, మహిళా విద్యకు విశేష కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ను అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లును రాచాల సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవరశివ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అరవిందా చారి, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, మ్యాదరి రాజు, రామన్ గౌడ్, ధర్మేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



పిహెచ్‌సి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్‌బ్యూరో, ఏప్రిల్11 ప్రభాతవార్త :** మహబూబ్ నగర్ రూరల్ మండలం మణికొండ పిహెచ్‌సిని శుక్రవారం కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు పిహెచ్‌సి చెక ప్‌కు వచ్చి నగర్భిణీ మహిళలతో మాట్లాడి ఎన్నో డెలివరీ, హిమోగ్లోబిన్ (ఐరన్)శాతం ఎంత ఉంద ని తెలుసుకున్నారు. హిమో గ్లోబిన్ శాతం తగ్గితే బలహీనంగా, నీరసంగా ఉంటుందని, బలవర్ధక మైన పోషక ఆహారం తీసుకోవాలని మహిళలకు సూచించారు అంగన్వాడి కేంద్రంకు వెళ్తున్నారా అంగన్వాడిలో అందించే గుడ్లు,పోషక ఆహారం తీసుకుంటున్నారా? నెలనెలకు ఆరోగ్య చెకప్ చేసుకుం టున్నారా? అని అడిగారు. మీరు ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యం ఉంటారు అని వారికి సూచించారు. ఈ నెలలో డెలివరీలు ఎన్ని ఉన్నాయి అని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్‌ను అడిగారు. గర్భిణీ స్త్రీలను ఎప్పటికప్పుడు ప్రతి నెల పరీక్షలు నిర్వహించాలని సూచించారు -మిగతా3లో..

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్ సంతోష్



గద్వాల జిల్లా ఆసుపత్రిలో సీటీ, స్కానింగ్ మిషన్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్ సంతోష్, సూపరిడెంట్ ఇందిర

**గద్వాల,ఏప్రిల్11 ప్రభాతవార్త:**ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేం దుకు, తక్కువ ఖర్చుతో ఖచ్చితమైన రోగ నిర్ధారణకు ఉపయోగపడే సి.టి స్కాన్ సదుపాయాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హస్పిటల్ నందు రేడియాలజీ ల్యాబ్‌లోని రూ.2.5కోట్ల రూపాయల విలువై న సి.టీస్కాన్‌ను గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ప్రారంభించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభు త్వం నిరంతరం కృషిచేస్తోందని తెలిపారు.ఆసుపత్రికి వచ్చేరోగులకు నాణ్య మైన రోగ నిర్ధారణ సేవలను అందించడానికి అత్యాధునిక కంప్యూటరైజ్డ్ టో మోగ్రఫీ, సీటి స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రోగులకు నాణ్యమైన, ఖచ్చితమైన రోగనిర్ణయ సేవలు అందించవచ్చని, సూక్ష్మమైన లోపాలను కూడా ఇది గుర్తించగలదని తెలిపారు.దీనిద్వారా రోగులకు తగిన వైద్యచికిత్సలు వేగంగా అందించేందు కు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. గతంలో సీటీ స్కాన్ పరీక్షల కో సం ప్రజలు ఇతర పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు అదే సౌకర్యం స్థానికంగా లభించడంతో ప్రజలు సమయం, ఖర్చును ఆదా చేసుకోవచ్చ న్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో తక్కువ ఖర్చుతో ఈ సేవలు లభించడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపశమనంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని విభాగాల వైద్యులు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన ఉత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు పొందాలన్న దృష్టికోణంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. సి.టి స్కాన్ యంత్రం ప్రారంభం ద్వారా ప్రజలు స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు పొందే అవకాశం లభిస్తుందని తెలిపారు. సాధారణంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో మాత్రమే ఉండే అత్యాధునిక సి.టి స్కాన్ యంత్రాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇది ప్రజల ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సీటీ స్కాన్ సదుపాయం అందుబాటులోకి రావడం వల్ల ప్రజలు బయటకు వెళ్లకుండా, సమయాన్ని, ఖర్చును ఆదా చేసుకుంటూ, అవసరమైన వైద్య నిర్ధారణ సేవలు స్థానికంగానే పొందగలుగుతారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సిటి స్కాన్ ఏర్పాటుతో పేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గనుందని, ఈ సౌకర్యాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హనుమంతు, ఆసుపత్రి సూపరిడెంట్ ఇందిర, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


వార్త విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకర్లు కావలెను.

విలేకరులు కావాల్సిన ప్రాంతాలు

వనపర్తి జిల్లా : పెద్దమందడి, కొత్తకోట, రేవల్లి, గోపాల్‌పేట, మదనాపురం

అర్హత : ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఇంటర్వ్యూ తేది:

తేది: 13.04.2025 (ఆదివారం) ఉదయం 11 గం.కు జడ్చర్ల వార్త కార్యాలయంలో ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.

సెల్: 9441615424,9866340034

## మహిళా హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తిటౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** వెనకబడినవర్గాల కోసమే కాకుండా, మహిళా హక్కుల కోసం పోరాటం చేసిన మహనీ యుడు మహాత్మ జ్యోతిబాపూలే అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ వెనకబడిన వర్గాల కోసమే కాకుండా, మహిళా హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు.సామాజిక న్యాయమే ధ్యేయంగా ఆయన అనేక ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు.ఆయన ఆశయాలు, లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే మహిళలకు విద్య తప్పనిసరి అని భావించి ప్రోత్సహించారని చెప్పారు. పూలే తన సతీమణి సావిత్రిబాయికి విద్యార్థులు నేర్పించి దేశంలో మొదటి బాలికల పాఠశాలను నెలకొల్పినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేశారు కానీ కట్టలు కట్టడం నీళ్లు పోయడం మరిచారు

**ఎండిపోయి పెచ్చులుడుతున్న రోడ్డు**



రోడ్డువేసి క్యూరింగ్ చేయకుండా వదిలేసిన దృశ్యం

**నవాబ్‌పేట,ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇప్పటూరు గ్రామంలో గత వారం రోజుల క్రింద ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి గ్రామంలో సీసీ రోడ్డు వేశారు. కానీ దానికి మళ్ళీ తిరిగి చూసే నాథుడే కరువు అయ్యారు. ఇప్పటూరు చౌటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కాంట్రాక్టర్ సీసీ రోడ్డు నిర్మాణం చేశారు. కానీ వేసిన సీసీ రోడ్డుకు 10,15 రోజుల వరకు సీసీ రోడ్డుపై కట్టలు కట్టి క్యూరింగ్ చేపట్టాలి. అలా చేపడితేనే రోడ్డు నాణ్యతగా ఉంటుంది. ఇప్పటూరు గ్రామ పంచాయతీ ఊరి నుండి మల్లారెడ్డి పల్లె ముఖద్వారం వరకు గల రోడ్డు మాత్రం అలా క్యూరింగ్ కావడం లేదు.ఇంతవరకు రోడ్డు వేసి వారం రోజులు గడుస్తున్న కూడా క్యూరింగ్ జరగకపోవ డంతో రోడ్డువేశామా అంటే వేశాం అన్నట్లుగా రోడ్డు నిర్లక్ష్యంగా వదిలేశారు. క్యూరింగ్ సరిగా చేయకుంటే పది కాలాల పాటు ఉండాల్సిన రోడ్డు కొద్ది రోజుల్లోనే నెరెలు వారి రోడ్డు పగుళ్లు ఏర్పడి ప్రజాధనం వృధా అయ్యే అవకాశం మెండుగా ఉంది. సీసీ రోడ్డు వేసి క్యూరింగ్ చేయకపోవడంపై గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోవేసిన సీసీరోడ్డుకు సంబంధితశాఖ అధికారులు పర్యవేక్షించ కపోవడం అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే కాంట్రాక్టర్ రోడ్డు వేసికట్టలు కట్టకుండా క్యూరింగ్ చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడేలా రోడ్డు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కాలనీ వాసులు కోరుతున్నారు.

## పాలెం డిగ్రీ కళాశాల అకడమిక్ కౌన్సిల్ సమావేశం

**బిజినేపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్)లో ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు శుక్రవారం 2024,2025 విద్యా సంవత్సరంలో మొదటి అకడమిక్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి కౌన్సిల్ సభ్యులు యూనివర్సిటీ అకాడమిక్ డీన్‌లు ప్రొ॥ చెన్నప్ప, ప్రొ॥ జయపాల్ రెడ్డి, అకాడమిక్ సబ్జెక్టు నిపుణులు ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపల్ డా.పద్మావతి, పెబ్బేరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎఫ్ఏసి ప్రిన్సిపల్ డా.వెంకటప్రసాద్‌లు హాజరయ్యారు. అకాడమిక్ క్యాలెండర్ రూపకల్పన, సిలబస్‌ను అభివృద్ధి చేయడం విద్యా విధానం,పాఠ్యాంశాలను సమర్థవంతంగా అభివృద్ధి చేయడం,సవరించడం, ప్రశ్నాపత్రాల నమూనా, పరీక్ష రుసుము నిర్ణయం, పరీక్షలు నిర్వ హించడం,మూల్యాంకన విధానం, మాడరేషన్ నియమాలు డిటెండ్ నియమాలు,ప్రోగ్రాముల వివరణ,విద్యాసంబంధిత నిబంధనలు, ఇతరాత్ర మార్గదర్శకాలను రూపొందించడంపై చర్చించారు.అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కౌన్సిల్ సభ్యులు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌లు డా. పద్మజ, డా. వర్కాల శ్రీనివాసులు, డా.నాగరాజు, డా.సుష్మ,శివ,బోర్డ్ ఆఫ్ సబ్జెక్టు సభ్యులు పాల్గొన్నారు.



పాలెం డిగ్రీ కళాశాల అకడమిక్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ప్రొఫెసర్లు

## కోదండపురంలో గావ్ చలో బస్తీ

**పాల్గొన్న జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామాంజనేయులు**

**ఇటిక్యాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** కేంద్ర బిజెపి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో రాష్ట్రంలోని ప్రజలకు ఉచిత రేషన్, ఆయుష్మాన్ భారత్ కింద వైద్య సేవలు, గ్రామాలలో సిసి రోడ్లు, వైకుంఠధామాలు, రైతు వేదికలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు రోజుకు రూ.307 రేట్లు పెంచడం జరిగిందని అలాగే విశ్వకర్మ యోజన ఇతర పథకాలపై జిల్లా బిజెపిపార్టీ అధ్యక్షులు రామాంజనేయులు వివరించారు.గురు వారం సాయంత్రం మండలపరిధిలోని కోదండపురం గ్రామంలో పార్టీ పిలుపుమేరకు గావ్ చలో బస్తి అనే కార్యక్రమం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు జగదీశ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కేకే రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలను పలకరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు విజయ్, నరేష్, పరుశురాం, రాముడు, రామకృష్ణ, మహేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



గావ్ ఛలో బస్తి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

## భక్తిశ్రద్ధలతో విగ్రహాల ఊరేగింపు ..



స్వామివారి విగ్రహాలను ఊరేగింపు చేస్తున్న భక్తులు

**బిజినేపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** శ్రీశ్రీశ్రీ సిరిసంపదల భక్తాంజనేయస్వామివారి ఆలయ మహా సంప్రోక్షణ, నూతన గణపతి, నవగ్రహ, దత్తాత్రేయ, నాగ ప్రతిష్ఠాపన మహోత్సవం లో విగ్రహాల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఆంజనేయ స్వాములు ఉదయం నూతన విగ్రహములతో ఊరేగింపుతో ఆలయ ప్రవేశము నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య స్వస్తి వాచనము ,విష్వక్సేన గణపతి ఆరాధన, పుణ్యాహవాచనము, రక్షాబంధనం వంటి భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మృత్సంగ్రహణం, ఋత్విగ్వరణం అంకురార్పణం, దేవతా మూర్తుల కుంభావాహనం, నూతన విగ్రహములకు పంచగవ్య అభిషేకము ,జలాధివాసం , నివేదన తీర్థప్రసాదవినియోగము కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం శ్రీరామ నామంతో ఓలలాడింది. గ్రామస్తులు భక్తులతో నిర్వహించిన భజనలు ఇతర కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఆంజనేయ స్వాములు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో అధికారంలోకి వచ్చింది



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు అబద్దాల హామీలు ఇచ్చిందని అధికారంలోకి వచ్చాక నిరుపేదల వీపులపై తన్నుతుందని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో ఈనెల27న వరంగల్లో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర సమితి రజతోత్సవాల సందర్బంగా కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ 9:30సంవత్సరాల కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని తాండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో పాటు కొత్తగా పలు జిల్లా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు ఆయా జిల్లా కేంద్రాల్లో విద్యా వైద్యంతో పాటు రోడ్లు సాగునీరు అనేక సంక్షేమ పథకాలు చేపట్టి దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. కెసిఆర్ అభివృద్ధి చేయలేదు అన్న సన్నాసులు దూల మాటలు తప్ప కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదని చెప్పారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన పనులు భవనాలకు సున్నం వేయడానికి ఈ కాంగ్రెస్ పార్టీ దద్దమ్మలకు చేతకాదన్నారు. ఉదయం లేచింది మొదలు కేసీఆర్‌ను తిట్టడంగా పని పెట్టుకుని అబద్దాలతో అద్భుతం చూపిస్తున్నారని చెప్పారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏడు వందల సంవత్సరాల క్రితం కాకతీయ రాజులు మండల కేంద్రంలో ఘనప సముద్రం చెరువును నిర్మించారని ఉమ్మడి జిల్లా మొత్తములో కాకతీయ రాజుల కాలంలో మొట్టమొదలు నిర్మించిన చెరువు ఇదేనని ఆయన చెప్పారు. పంటలు పండగ బీడు భూములతో వీడు బారిన పొలాలను సస్యశ్యామలం చేయడానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా గనప సముద్రం చెరువును 40 సంవత్సరాలలో ఎప్పుడూ చూడని విధంగా సాగునీటిని నింపి అన్ని గ్రామాలను సస్యశ్యామలం చేశామని చెప్పారు. దీంతో ఘనప సముద్రం చెరువు లోపట మునుకకు గురవుతున్న దాదాపు 600 ఎకరాలకు సంబంధించిన రైతులు తమ భూములు మునగబాటుకు గురవుతున్నాయని తమకు నష్టపరిహారం చెల్లించాలని పలుమార్లు వేడుకోవడంతో కేసీఆర్ దగ్గరికి వెళ్లి రైతులకు న్యాయం చేయాలని చెప్పడంతో ఆయన ముగ్గురు చీఫ్ ఇంజనీర్ల బృందంతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి వారి నివేదిక ప్రకారం 50 కోట్ల రూపాయలతో వెంకటంపల్లి గ్రామం నుండి గట్టుకదుపల్లి మానాజీపేట గ్రామం వరకు సముద్రం చెరువు కట్టను 33 ఫీట్ల వెడల్పుతో మరమ్మత్తులు ప్రారంభించారు.ఈదఫా ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడంతో ఘనమసముద్రం చెరువు కట్ట మరమ్మత్తులు 10 మీటర్ల నుంచి నాలుగు మీటర్లు తగ్గించి ఆరు మీటర్ల వరకే చెరువు కట్ట మరో మత్తు పనులు ప్రారంభించారు. మిగతా పలను రాళ్ల రప్పలు పేర్చి పది మీటర్లతో పనులు చేసినట్లు ఆ డబ్బులు దొబ్బెయ్యడానికి అధికార పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారు అని ఆయన చెప్పారు. దీంతో ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రోకర్లుగా మారి ఘనప సముద్రంలో ఉన్న 40 సంవత్సరములుగా పేరుకుపోయిన గుంటూరు మట్టిని అమ్ముకోవడానికి రెండుకోట్ల రూపాయలు తీసుకున్నారని మరికొందరు చిన్నాచితక నాయకులు అలనాటి కాకతీయులు నిర్మించిన కోట గోడలను మట్టిని కొల్లగొట్టి వ్యాపారం చేసుకున్నారని దీంతో అలనాటి కోటగోడలు ఆడవాళ్ళ ఏమీ కనిపించకుండా పోయాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘనప సముద్రం నిర్మాణంలో ములుగు వాటుకు గురైన 600 మంది రైతులకు ఎకరాకు 11 లక్షల నుండి 12 లక్షల రూపాయల వరకు నష్టపరిహారం రైతులకు అందజేస్తామని ఎన్నిసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి చెప్పినా కూడా కొందరు కాటేకూటే గాళ్లు వినకుండా ఎకరాకు ఐదు లక్షల రూపాయలు ఇప్పిస్తామని రైతులను మోసం చేశారని అలాంటి సన్యాసులను నడి బజార్లో నిలబెట్టి రైతులు నిలదీయాలని వారికి తెలియజేశారు. గణపసముద్రం కట్ట మరమ్మత్తులు లోపాలు ఉన్నాయని వాటి గురించి పట్టించుకోవాలని ప్రస్తుత సాగునీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి లేఖ రాసిన కూడా ఇంతవరకు పట్టించుకోలేదని నీటిపారుదల శాఖ మంత్రికి ఉత్తరం రాసినా కూడా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గడ్డుకాలంలో గుడిపల్లి రిజర్వాయర్ నుండి గణపసముద్రానికి సాగునీరు రాకపోయినా వట్టెం రిజర్వాయర్ నుండి మంగళూరుకు కెనాల్ ద్వారా గణప సముద్రానికి నీతిని నింపేయడానికి ప్రత్యేక అనుమతులు మంజూరు చేయించామని చెప్పారు. మండలంలో ప్రతి ఎకరాకు సాగునీరు సౌకర్యం కోసం కృషి చేశామని కర్ణతాండ ఎత్తిపోతల పథకం పూర్తి అయిందని విద్యుత్ సౌకర్యం కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తుందన్నారు. వెంబడి విద్యుత్ పనులు పూర్తి చేసి సాగునీటిని అందించడానికి కృషి చేయాలి అన్నారు. రాష్ట్రంలో మాజీ సర్పంచులు చేసిన పనులకు సంబంధించిన 600 కోట్ల రూపాయల బిల్లులు ప్రస్తుత ప్రభుత్వం చెల్లించలేకపోతుందని కానీ వనపర్తికి 1000 కోట్ల రూపాయలు నిధులు తెచ్చామని ప్రగల్బాల్ ప్రస్తుత ఎమ్మెల్యే పలుకుతున్నారని చేశారు. ఈనెల 27న టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్ లో నిర్వహిస్తున్న సభకు ప్రతి గ్రామం నుండి వందల సంఖ్యలో ప్రజలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలయాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ విజయ్ కుమార్ నందిమల్ల అశోక్, మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్ జడ్పిటిసి సామ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య ,గిరిజన నాయకుడు జాతర నాయక్ ,బాలిశ్వర్ రెడ్డి, సురేందర్ రెడ్డి ,సర్పంచ్ వెంకటరమణ, ఆంజనేయులు గౌడ్, కృష్ణయ్య గౌడ్ ,సురేందర్ ,శివ, లక్ష్మణ్ ,నందిమల్ల అశోక్ పలు గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



నాగల్ కడుమూర్ గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**అమరచింత, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం అమరచింత మండలంలోని నాగల కడుమూరు గ్రామంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్ తో కలిసి పేదలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే,డాక్టర్ వాకిటిశ్రీహరి మాట్లాడుతూ,దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమపథకం సన్నబియ్యాన్ని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేదలకు సన్న భోజనం అందించాలని లక్ష్యంతో సన్న బియ్యం పథకం అమలు చేశారని అన్నారు. అలాగే ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీల మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, మహిళలకు సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రైతులు పండిస్తున్న పంటలకు బోనాసిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీని ఆయన అన్నారు. అనంతరం నాగల కడుమూరు గ్రామంలో మఖ్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్ తో పాటు అధికారులు గ్రామానికి చెందిన దళిత కాలనీలో పోతుల ఆంజనేయులు ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు. అలాగే మండలంలోని పామిరెడ్డి పల్లె, నాగల్ కడుమూర్ గ్రామ లాలో ఉన్న రైతువేదికలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, ఏఓ అరవింద్, ఎంపీ ఓ, నర్సింలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కేజీ మహేందర్ రెడ్డి, అరుణ్ కుమార్, జగన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, మహంకాళి విష్ణు, తిరుమలేష్, బీసి రెడ్డి, కృష్ణారెడ్డి, శ్యాం కుమార్, ప్రకాశం, పోసిరి విష్ణు, మోహన్, రాకేష్ గౌడ్, హరీష్ నాయక్, వీరితోపాటు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న ప్రభుత్వం: మైనారిటీ నేతలు




ధర్నా నిర్వహిస్తున్న మైనారిటీ సోదరులు

**ఆత్మకూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ మైనారిటీలపై ఉక్కు పాదం మోపుతుందని మైనార్టీ నేతలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేయడంతో పాటుగా తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాను దేశించి పలువురు మైనారిటీ నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వొక్కు బోర్డుపై రాజ్యాంగ సవరణ చేయడమే కాకుండా మైనార్టీలకు చెందిన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు కుట్రలో భాగంగానే పార్లమెంట్లో బిల్లు పాస్ చేయడం జరిగిందని వారు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఇప్పటివరకు మైనారిటీ నేతలకు చెందిన ఆస్తులను దేశవ్యాప్తంగా పేద మైనారిటీలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టం ద్వారా వాక్కు బోర్డుకు సంబంధించిన ఆస్తులను కార్పొరేటర్ వాళ్లకు కట్టబెట్టేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం తీవ్రస్థాయిలో ప్రయత్నం చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం దేశంలో మైనారిటీలు అత్యున్నతంగా భావించే ముస్లిం పర్సనల్ లా బోర్డుకు కూడా ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా వక్క బోర్డులను స్వాధీనం చేసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఇప్పటికైనా దేశవ్యాప్తంగా ముస్లిం మైనారిటీలు తిప్పికొట్టేందుకు కంకణబద్దులు కావాలని వారు పిలుపునిచ్చారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన తర్వాత తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆత్మకూర్ తహశీల్దార్ చాంద్ పాషా కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పట్టణాలకు చెందిన ముస్లిం మైనారిటీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు,చిన్నారుల్లో పోషకాహారా లోపాన్ని నిర్మూలించాలి : కలెక్టర్



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల,ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నిర్మూలించి వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండే విధంగా పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమంపై జిల్లాస్థాయి కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోషణ్ పక్వాడా 2025ను ఏప్రిల్ 8 నుంచి 22 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లల అభివృద్ధిలో అత్యంత కీలకమైన 1,000 రోజులు గర్భధారణ ప్రారంభం నుండి రెండవ పుట్టిన రోజు వరకు ప్రత్యేక దృష్టి సారించబడుతోందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికల లో బలహీనంగా, పోషకాహార లోపంతో బాధపడుతున్న వారిని గుర్తించి ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పోషకాహార లోపం ఉన్న గర్భిణీ స్త్రీల వివరాలను ఐసిడిఎస్‌కు అందించి,వారికి సరైన పోషకాహారం అందించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ విధంగా, పోషకాహార లోపం ఉన్న, తక్కువ ఎత్తు ఉన్న పిల్లల వివరాలను ఐసిడిఎస్ వైద్య శాఖ అధికారులకు అందించి, వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ సప్లై అనేది ఎటువంటి గ్యాప్ లేకుండా గర్భిణీ స్త్రీలకు చేరే లాగా చూసుకోవాలని అన్నారు. పోషణ పక్షం కార్యక్రమం గురించి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖలతో సమన్వయంతో నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యుత్ కనెక్షన్ లేని అంగన్‌వాడీ కేంద్రాలన్నింటికీ ఒక వారం లోపల విద్యుత్ సరఫరా కల్పించాల్సిందిగా విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో పోషణ్ పక్షం (పోషణ్ పక్వాడ) కార్యక్రమాన్ని అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పోషణ పక్షం 2025 లో పోషణ పక్షంలోని థీమ్స్ గురించి పిపిటి ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జిల్లా సంక్షేమ శాఖ సునంద, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సీడీపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

## శనేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక పూజలు , తిలతైల అభిషేకాలు



తిలతైల అభిషేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**బిజినేపల్లి,ఏప్రిల్11 ప్రభాతవార్త:**నంది వడ్డెమాన్ శనేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక అష్టోత్తర శతకుంభ తిలతైల అభిషేక పూజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమటం విశ్వనాథ శాస్త్రివేద అర్చకబృందంతో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఆలయంలో మహాగణపతి పూజ ప్రారంభించి,శ్రీ సార్ధ సప్త జేష్ట మాత సమేత శనేశ్వర స్వామి వారికి ఒక వెయ్యికుంభాలతో నువ్వులనూనెతో ప్రత్యేక అభిషేకపూజలు,మహాన్యాస పూర్వక అష్టోత్తర సహిత అభిషేక పూజలు అత్యంత వైభవంగ వేద అర్చక బృందం వారిచే వేద మంత్రోచరణల మధ్య శాస్రోక్తంగా నిర్వహించారు. శనివారం ఆలయ ఆవరణలో ఉదయం శ్రీఉమామహేశ్వరస్వామి వారి వ్రతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వ్రతం అనంతరం శాంతిహోమం బలిహరణ,పూర్ణాహుతి, సాయంత్రం నాలుగుగంటలకు స్వామివారి చుట్టూ బండ్లప్రదర్శన,ప్రత్యేక కార్యక్రమం ఉన్నట్లు ఆయన తెలిపారు.పరమశివునికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ప్రత్యేక ద్రవ్యాలతో విశేషంగా అభిషేక పూజలు నిర్వ హించారు.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వీరశేఖర్,పుల్లయ్య, ప్రభాకరచారి, అర్చకులు గవ్వమటం శాంతి కుమార్, ఉమ్మయ్య, మల్లికార్జున్,గ్రామస్తులు,భక్తులు, ఆలయ సిబ్బంది గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

### పలు శుభకార్యాలలో పాల్గొన్న ఆల

**భూత్పూర్,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:**మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో జరిగిన పలు శుభకార్యాలలో పాల్గొన్నారు.గ్రామానికి చెందిన ఈటె నాగరాజు నిర్మించుకున్న నూతన గృహప్రవేశం,వాస్తుపూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల పాల్గొన్నారు.ఇదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నరేందర్ వివాహానికి హాజరై నూతన వధూవరుల్ని ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు జాకీర్‌తో పాటు బీజెపికి చెందిన గొడుగు అంజనేయులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

### మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెబ్బేరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం తిప్పాయి పల్లి గ్రామానికి చెందిన రాచూరి బాలకృష్ణ తండ్రి బీసన్న ఆరోగ్యం బాలేనందున హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో జయిన్ చేయడం జరిగింది. మెరుగైన వైద్యం కోసం పెబ్బేర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వీరస్వామి నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మెఘా రెడ్డిని సంప్రదించదు అడిగిన వెంటనే బాధ్యతునికి 2 లక్షల 50 వేలు ఎల్ఓసి అందజేశారు. అడిగిన వెంటనే స్పందించి అందజేసినందుకు ఎమ్మెల్యే మెఘా రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వీరస్వామి నాయుడుకు బాధితులు ధన్యవాదాలు తెలియజేశారు.

### శ్రీరంగపూర్ మండల కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహణ

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్థానిక ఆహార పదార్థాలు, చిరుధాన్యాలు ఉపయోగించి అనుబంధ ఆహారం తయారు చేయడంపై అవగాహన కల్పించడం జరిగింది.ఈకార్యక్రమం పోషకాహార లోపాన్ని అరికట్టడానికి, ఆరో గ్యకరమైన, పోషక ఆహారాన్ని ప్రోత్సహించడానికి ఉద్దేశించబడిం దని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రవి నారాయణ, సిడిపిఓ బాలేశ్వరమ్మ, ఏసిడిపిఓ యూన్సీ లక్ష్మి, సూ పర్‌వైజర్ వినోద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ సహదేవుడు, సిహెచ్ఓ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు శాంతాబాయి, కైసర్, కవిత, మంజుల, రాధా తదిత రులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**మక్తల్,ఏప్రిల్11 ప్రభాతవార్త:**ప్రధానినరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి వారిని బిజెపి పట్ల ఆకర్షితులను చేయాలని మాజీ ఎంపిటిసి జి. బల రాంరెడ్డి అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగం గా శుక్రవారం మక్తల్ మండలంలోని లింగంపల్లిలో గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రా మంలో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభి వృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు కర్ని స్వామి, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ సాగర్, ఆడెం సత్యనారాయణ, తాయప్ప, లక్ష్మణ్, శీను, నరసింహ, నాగరాజు, దత్తు, రవి, వడ్డే ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### గ్యాస్ లీకేజీతో ఇల్లు ధ్వంసం

**మక్తల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** ఇంట్లో వంట చేస్తున్న క్రమంలో వంట గ్యాస్ లీకేజీ ఏర్పడి ఇల్లు ధ్వంసమైన ఘటన మక్తల్ మండలంలోని కర్నిలో శుక్రవారం సాయంత్రం జరిగింది. గ్రామంలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాల సందర్భంగా గ్రామానికి చెందిన రాంపురం నర్సింలు తన ఇంటిలో ఒక భాగాన్ని బీరప్ప భక్తులకు అద్దెకు ఇచ్చాడు. ఈ క్రమంలో శుక్రవారం వంట చేస్తుండగా గ్యాస్ లీకేజీ ఏర్పడి ఇంట్లో మంటలు అంటుకున్నాయి. చుట్టుపక్కల వారు గమనించి మంటలు ఆర్పేందుకు యత్నించారు. అప్పటికే ఇంట్లోని ఫ్యాన్, బీరువా, ఫ్రిడ్జ్, నిత్యావసర వస్తువులతో పాటు ఇంటి పైకప్పుకు గల రేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

### రాజీవ్ యువ వికాస్ చివరి తేదీ 14 సోమవారం

**ఊట్కూరు,ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మండల వివిధ గ్రామాలలో రాజీవ్ యువ వికాసంలోన్ల కొరకు దరఖాస్తు చేసుకున్న, అభ్యర్థులు వారి యొక్క అప్లికేషన్ ఫారం ధ్రువపత్రాల జిరాక్సులను మూడు సెట్లు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని ఎంపిడిఓ ధనుంజయ గౌడ్ తెలిపారు. అలాగే శనివారం అనగా 12వ తారీకు నుండి 14 వ తారీకు వరకు మూడు రోజులు సెలవు దినాలలో కూడా మండల కార్యాలయంలో సిబ్బంది దరఖాస్తులను స్వీకరిస్తారు. దరఖాస్తులు చేసుకొనుటకు చివరి తేదీ 14వ తేదీ కాబట్టి అర్హులైన వారందరూ కూడా దరఖాస్తు చేసుకొని దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరు అట్టి దరఖాస్తు ఫారాలను మండల కార్యాలయంలో సమర్పించవలసినదిగా కోరారు.

## హనుమాన్ శోభాయాత్రకు మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణకు ఆహ్వానం



**గద్వాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని డికె. బంగ్లాలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ అధ్వర్యంలో నిర్వహించే హనుమాన్ శోభ యాత్రలో పాల్గొనాలని ఎంపి డీకే అరుణ ను ఆహ్వానించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నేడు జరిగే హనుమాన్ శోభాయాత్ర కుఎంపి. డికె. అరుణని ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనే యులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, బిజెపి నాయకులు మీర్జాపురం వెంకటేశ్వరరెడ్డి, సంజీవయ్యా, కృష్ణంరాజు, రఘుగౌడ్, తదితరులు ఉన్నారు.

## పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**వెల్దండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీమతి అన్నారు. మల్లన్న మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారంపోషక మాసం దినోత్సవాన్ని నిర్వహించారు. గర్భిణీలు చిన్నారులు తీసుకోవాల్సిన పోషకాహారాలు చిరుధాన్యాల గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మాసమ్మ, మెర్లిన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి ఇరుముడి కార్యక్రమం

**వెల్దండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని గానుగట్టు తాండాలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి మాల ధరించిన స్వాములు నియమ నిష్ఠలతో చేపట్టారు. శుక్రవారం స్వామి మాల పూర్తి చేసుకున్న స్వాములు చింతలకుంట వెంకటేశ్వర స్వామి వద్దకు బయలుదేరారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వెంకటేష్‌స్వామి, మాలదారులు, తరుణ్, అంజు, సరియ, రవి, లక్ష్మణ్, పాండు, లౌక్య, వెంకటయ్య, జైపాల్‌నాయక్, రమేష్, మురళి, రాజుతో పాటు తదితరులు ఉన్నారు.

## వరంగల్ రజతోత్సవ సభకు భారీగా తరలి రావాలి

■ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**మద్దూర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** వరంగల్‌లో జరిగే 25 సంవత్సరాల పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు కార్యకర్తలు భారీగా తరలి రావాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మద్దూర్ షా గార్డెన్లో శుక్రవారం మాట్లాడుతూ అన్నారు. వరంగల్లో జరిగే పది లక్షల కార్యకర్తల సమావేశానికి కొడంగల్ నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున బయలుదేరి విజయవంతం చేయాలి ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటైనా అమలు చేశారా చేస్తే చూపించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మహిళలకు ఉచితబస్సు మినహాయిస్తే ఏ ఒక్కటి కూడా పూర్తిగా చేయలేకపోయారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ మెంబర్ సలీం, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వంచర్ల గోపాల్, కొత్తపల్లి పార్టీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బసిరెడ్డి, కోస్గి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరారెడ్డి, మద్దూరు పట్టణ టౌన్ ప్రెసిడెంట్ మహేందర్, యూత్ అధ్యక్షుడు ఎంఎన్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



ఇసుక రీచ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

**అడ్డాకుల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు వేసవిలో ఇబ్బంది లేకుండా త్రాగు నీరు, నీడ కల్పించేందుకు టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు సరిపడా ఉన్నాయా అని నిర్వాహకులను అడిగారు. గన్నీ బ్యాగులు అవసరమైన మేరకు పౌర సరఫరాల సంస్థ నుండి సరిపడా సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశం చారు. ధాన్యం తరలించిన రైతులతో మాట్లాడారు బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర పొందాలని, సన్న ధాన్యానికి అదనంగా క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇసుక, మట్టి బెడ్డలు, సేంద్రీయ పదార్థాలు, పొట్టు, తాలు గింజలు వంటివి లేకుండా, తేమ17 శాతానికి మించకుండా ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులనుఆదేశించారుతద్వారాపూర్తిస్థాయిలో రైతులకు మద్దతు ధర అందడమే కాకుండా, రైస్ మిల్లుల వద్ద కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ హితవు పలికారు. కాగా, కొనుగోలు కేంద్రాల వద్ద మాయిశ్చర్ యంత్రాలు, టార్పాలిన్లు, వెయింగ్‌మెషిన్లను సరిపడా సంఖ్యలోఅందుబాటులో ఉంచాలని అన్నారు. అనంతరం పొన్నకల్ గ్రామంలో ఇసుక రీచ్‌ను పరిశీలించారు. ఇసుక రీచ్ నుండి ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా మన ఇసుక వాహనం ద్వారా లబ్ధిదారులకు ఇంటి నిర్మాణంకు అవసరమైన ఇసుక సరఫరా చేయాలని సూచించారు. మండల ఎంపిడిఓ శ్రీనివాసులు, మండల తాసిల్దార్ కె. శేఖర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శశికిరణ్, సుజాన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతికి పటిష్ట బందోబస్తు

● శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : జిల్లా ఎస్పీ

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్11 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి జిల్లా పరిధిలో హనుమాన్ శోభాయాత్రలు నిర్వహించడం జరుగుతుందని అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. హనుమాన్ శోభాయాత్ర సంబంధించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. అవసరమైన చోట ప్రధాన చౌరస్తాల్లో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ నుంచి మానిటర్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో రూమర్లు పోస్ట్ చేసే వారిపై నిఘా ఉంచామన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా అనవసరమైన పోస్టులు చేసిన ఒకరిని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో వైరల్ చేస్తే ఆలంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా ఉంచి, ర్యాలీ జరిగే సమయంలో వీడియో రికార్డింగ్ చేయాలని పోలిసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. హనుమాన్ శోభాయాత్ర జరిగే సమయంలో ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని ఎస్పీ తెలిపారు. పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన స్థలంలో విధులు నిర్వర్తిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పి తెలిపారు. హనుమాన్ జయంతి ర్యాలీ నిర్వహించే సమయంలో యువకులు సమన్వయం పాటించాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులు వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజలు అత్యవసర సమయంలో సంబంధిత లోకల్ పోలీసులకు లేదా డయల్ 100కు సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కు అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలము జిల్లెల్ల గ్రామంలో చిక్కొండ పెద్ద మల్లయ్య అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకోగా... మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు సహకారంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల చొరవతో 60 వేల చెక్కు మంజూరైంది. శుక్రవారం బాధితుడు చిక్కొండ పెద్ద మల్లయ్యకు జిల్లెల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎముక రవి, మాజీ కోఆప్షన్ నెంబర్ బాల్ జంగయ్య, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ నాప మల్లయ్య, యువ నాయకుడు శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ సత్యనారాయణ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు పెరుమళ్ళ శ్రీశైలం, చిక్కొండ శ్రీశైలం, దొక్కు జంగయ్య పలువురు ఉన్నారు.

## వైద్య సేవలు సమర్థవంతంగా నిర్వహించాలి

■ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద రోగులకు సమర్థవంతంగా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపట్టనున్న కార్యక్రమాలుకలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా పిహెచ్‌సిలు, అర్బన్ హెల్త్ సెంటర్‌లు, ఏరియా ఆసుపత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని, రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని కోరారు. పిహెచ్‌సిలు, అర్బన్ హెల్త్ సెంటర్‌లలో బయో మెట్రిక్ ఏర్పాటుచేసి వైద్య సిబ్బంది హాజరును పర్యవేక్షించాలని ఆదేశించారు. రాత్రి సమయాల్లో కూడా ఎవరైనా ఒకరు సిబ్బంది అందు బాటులో ఉండాలని అన్నారు. జిల్లాలో మాతా శిశు సంరక్షణ కార్యక్రమం సమీక్షించి ఎంత మంది పిహెచ్‌సి వారీగా గర్భిణీ లు నమోదు అయ్యారు ఎంత మంది డెలివరీకి ఉన్నారు. హై రిస్క్ కేసులు ఎన్ని ఉన్నాయి. డెలివరీలు ఎన్ని జరిగాయి పక్కాగా డేటా సిద్ధంగా ఉంచాలని అన్నారు. మొదటిఏ.ఎన్.సి., రెండవ ఏ.ఎన్.సి చెకప్ పి హెచ్.సి.లో పూర్తి అయిన పిదప, మూడవ, నాల్గవ ఏ.ఎన్.సి చెకప్ ఎక్కడ చేసుకుంటున్నారుట్రాక్ చేయాలని అన్నారు. గర్భిణీ మహిళలు ఆరోగ్యంపై, శిశువు జన్మించిన తర్వాత మాతా శిశు ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని సూచించారు. పి.హెచ్.సి. స్థాయిలో మాతా, శిశు సంరక్షణ, గర్భిణీ స్త్రీల చెకప్, హై రిస్క్ కేసుల చికిత్స తదితర అంశాలపై వారికి అవగాహన కలిగించాలి అన్నారు. అదే విధంగా రక్తహీనత ఉన్న మహిళలకు కూడా ప్రత్యేక శ్రద్ధ కనపరచి చికిత్స అందించాలనిఅన్నారు. గర్భిణీ గా నమోదైన మహిళలు ఆసుపత్రుల్లో డెలివరీలు జరిగేలా చూడాలని అన్నారు. నార్మల్ డెలివరీ లు నిర్వహించేలా చూడాలని అన్నారు. జిల్లాలో లేప్రసీ కేసులు, టి.బి.కేసుల గురించి సమీక్షించారు. టి.బి.కేసులు ఎక్కువగా వస్తున్నహాట్ స్పాట్ ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో ముందు జాగ్రత్తగా టి.బి.కేసులు నిరోధించేందుకు పంచాయతీ ఇతర శాఖల ద్వారా అవగాహన కార్యక్రమాల నిర్వహించాలని జిల్లా క్షయ నియంత్రణ అధికారిని ఆదేశించారు. టీకా లు వేసే కార్యక్రమం నూరు శాతం సాధించాలని అన్నారు ఆరోగ్య మహిళా. కార్యక్రమం ద్వారా మహిళలకు పరీక్షలు నిర్వహించాలని సూచించారు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి స్పెషాలిటీ విభాగాలకు చెందిన డాక్టర్‌ల సేవలు పిహెచ్‌సిలలో రొటేషన్ పద్ధతిలో అందించాలని, హై రిస్క్ గర్భిణీలకు సేవలు అందించేందుకు గైనకాలజిస్టునువారంలో ఒక రోజు పిహెచ్‌సికివెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సంపత్ కుమార్, డిప్యూటీ డి.ఎం.హెచ్. ఓ డా.శశికాంత్, మాతా శిశుసంరక్షణ ప్రోగ్రాం అధికారి డా.భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

## బావోజీ జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు



బందోబస్తు నిర్వహణపై మాట్లాడుతున్న సిఐ

**మద్దూర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లి బావాజీ జాతర, గిరిజనుల ఆధ్యాత్మిక గురువు శ్రీ లోక మాసందు దేవాలయం జాతర 11, 12,13,14 తేదీలలో జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 150 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని కోస్గి సిఐ సైదులుతెలిపారు. శుక్రవారం సాయంత్రం జాతర బందోబస్తు కొచ్చిన పోలీస్ అధికారులు సిబ్బందికి భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జాతరకు వచ్చే ప్రజలకు, భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పాయింట్స్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని, వాహనాల కొరకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జాతరకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. తెల్లవారుజామున రథోత్సవం జరిగే సమయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా బారికేట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, రథం చుట్టూ రోప్‌పార్టీలతో పోలీసు బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జాతరలో పోలీస్ పీకెట్స్, ఫుట్ పెట్రోలింగ్, దొంగతనాలు, దోపిడీలు జరగకుండా మఫ్టీలో పోలీసులు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. జాతరలో మహిళల, అమ్మాయిలను రక్షణ కొరకుషి టీమ్ పోలీసులతో నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, జాతరలో ప్రత్యేక పోలీస్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందని జాతరకు వచ్చే భక్తులు చిన్నపిల్లలు, ముసలివాళ్లు ఎవరైనా తప్పిపోయిన పోలీస్ కంట్రోల్ రూమ్‌లో లేదా దగ్గర్లోని పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి కాల్ చేయాలని ఎస్పీతెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ ఎస్సై విజయ్‌కుమార్, బందోబస్తుకొచ్చిన పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి

● మత్తుకు బానిసలుగా మారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు: వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

● మాదక ద్రవ్యాల నియంత్రణ కొరకై యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ల్యాబోరేటరిని ప్రారంభించిన జిల్లా ఎస్పీ



నార్కోటిక్ బ్యూరో ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్11 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ల్యాబ్‌ను జిల్లా ఎస్పీ రావుల గిరిజన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాలు, వాటి కార్యకలాపాలపై దృష్టి సారించాలని. మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. డ్రగ్స్ వల్ల సమాజంలో యువ శక్తి విచ్ఛిన్నం అవుతుంది. డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయి, పోలీసు శాఖ డ్రగ్స్ నిర్మూలనలో పని చేస్తుంది, పౌరులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలి అన్నారు. యువత, విద్యార్థులు దేశ సంపద, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలి, డ్రగ్స్ నిర్మూలన కోసం బాధ్యతగా ఉండాలి అని కోరారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుంది, మంచి భవిష్యత్తును కోల్పోతారు అన్నారు. సమాజంలో చెడ్డపేరు వస్తుంది అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, సరఫరా చేయడం తీవ్రమైన నేరం అన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వారి గురించి సమాచారం ఇవ్వండి వీరికి కౌన్సిలింగ్ ఇస్తాము, వీరిలో మార్పు నకు కృషి చేస్తాము అన్నారు. మన సమాజంలో డ్రగ్స్ లేకుండా నిర్మూలించడం మన అందరి బాధ్యత అన్నారు. ల్యాబోరేటరి ఏర్పాటుకుకృషి చేసిన సబ్ ఇన్స్పెక్టర్ అంజద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, స్పెషల్‌బ్రాంచ్ సిఐ, నరేష్, సిసిఎస్‌సిఐ, రవిపాల్, ఏహెచ్‌టి యు, ఎస్సై, అంజద్, ఇన్స్పెక్టర్, శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్య స్ఫూర్తి ప్రదాత..భావి తరాలకు ఆదర్శం

● మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్



మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** నిత్య స్ఫూర్తి ప్రధాత భావి తరాలకు ఆదర్శం మహాత్మా జ్యోతి రావుపూలే అని మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ అన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కల్వకుర్తి పట్టణంలో బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీతాలూకా అధ్యక్షులురాజేందర్ ఆధ్వర్యంలో జ్యోతి రావుపూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన దినజన బంధావుడు, సమాజ స్థాపనలో నిత్య స్ఫూర్తి ప్రధాతగా ఆదర్శప్రాయునిగా నిలిచిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ణ వివక్షను రూపుమాపడంకోసం, దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా పూలే చేసిన కార్యాచరణ మహోన్నతమైనదన్నారు. కుల, లింగ వివక్షకు తావు లేకుండా విద్య, సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడుతాయనే వారి ఆలోచన విధానమేస్ఫూర్తిగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్నదని, అలాంటి మహనీయుడిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ ముఖ్య సలహాదారు ఆనంద్ కుమార్, దుర్గా ప్రసాద్, గంగాధర్ చారి, కరెంట్ రాజు, కార్యదర్శిగోపాల్, బీజేపీ నాయకులు రాంగోపాల్ రెడ్డి, బాబి, నరేష్, శేఖర్‌రెడ్డి, కృష్ణగౌడ్ కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్ సైదులు యాదవ్, రేష్మ, బీసీ సంక్షేమ సంఘం పెద్ద యాదవ్, బిసి నాయకులు దారమోని గణేష్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు జిల్లా కలెక్టర్ హెచ్చరిక

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా నేడు జిల్లాలోని మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని బారులు, మద్యం దుకాణాలు, కల్లు దుకాణాలు నేడు శనివారం ఉదయం 6 గ.టల నుండి సాయంత్రం 6 గంటల వరకు మూసి ఉంచాలని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులను పాటించని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కన్నుల పండువగా హనుమాన్ జయంతి వేడుకలు



**కల్వకుర్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయం వద్ద కన్నుల పండవగా గత రెండు రోజులుగా హనుమాన్ జయంతి వేడుకలు కొనసాగుతున్నాయి. 2వ రోజుశుక్రవారం ఉదయం 8 గంటలకు అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి రుద్రాభిషేకం, విశేష అలంకరణ, 10 గంటలకు శ్రీలక్ష్మి హరి హర రుద్ర హోమం, పూర్ణాహుతి, ప్రవచనం కార్యక్రమంలో భక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి దయానంద గిరి స్వామీజీ వారి ఆధ్వర్యంలో రుద్ర హోమం నిర్వహించారు. రాత్రి 7.42 నిమిషాలకు హస్త నక్షత్ర యుక్త తుల లగ్న పుష్కరాంశమున అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించినట్లు దేవాలయకమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు భోజన ప్రసాదాలుపంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొంటున్నట్లు తెలిపారు.

### జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్11 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్ని వార్డులు సందర్శించి రోగుల యోగా క్షేమాలు అడిగి తక్షణ చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించడం జరిగింది. రేవల్లి మండలం కేశంపేట్ పాత తండాకి చెందిన బీఆర్‌యస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పిట్లా నాయక్‌కు 4 రోజుల క్రితం అప్పెండెక్స్ ఆపరేషన్ కావడం జరిగింది. మాజీ మంత్రి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మాజీ మంత్రి వెంట గట్టుయాదవ్, వాకిటి శ్రీధర్, నందిమళ్ళ అశోక్ విజయ్, పాతతండామాజీసర్పంచ్‌గౌడనాయక్, నాగరాజు పాల్గొన్నారు.



## ప్రమాదకర స్థితిలో కరెంటు తీగలు



చేయికి తగిలేంత ఎత్తులో విద్యుత్ తీగలు

**ఉట్కూరు, ఏప్రిల్11 ప్రభాతవార్త :** ఉట్కూరు మండల కేంద్రము దంతన్ పల్లి శివారులో ఆనంద్ యాదవ్ పొలం దగ్గర 11కెబి వైర్ లైన్స్ చెయ్యి లేపితేతాకే విధంగా ఉన్నాయని విద్యుత్ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చిన స్పందించడం లేదని పొలంలో ఏదైనా పని చేయాలంటే భయంగా ఉందని రైతులు వాపోతున్నారు. కావున అధికారులు స్పందించి వైర్ లైన్స్ పునరుద్ధరించాలని కోరారు.

## పోగొట్టుకున్న స్మార్ట్ ఫోన్లను తిరిగి అప్పజెప్పిన ఎస్సై

**పెబ్బేరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** పెబ్బేరు పోలీస్ స్టేషన్లో శుక్రవారం గోపాలదిన్నె గ్రామానికి చెందిన బాల నారాయణ చారి, కొల్లాపూర్‌కు చెందిన నాయబ్ ఇద్దరు ఫోన్లను సిఈఐఆర్ అప్లికేషన్లో కంప్లైంట్ చేయగా కానిస్టేబుల్ సురేష్ దాన్ని ఎంక్వయిరీ చేసి మొబైళ్లను తిరిగి తేప్పించి శుక్రవారం పెబ్బేర్ ఎస్సై యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి స్మార్ట్ ఫోన్ లను తిరిగి అప్పజెప్పారు, బాధితులు పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉద్యోగం ఇప్పిస్తానని రూ.3 లక్షల 50 వేలు టోకరా!

**నవాబుపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** స్నేహితుడి మాటలు విని ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి మూడు లక్షల 50 వేల డబ్బులు తీసుకొని తిరిగి డబ్బులు ఇవ్వమంటే బెదిరింపులకు పాల్పడిన ఘటన నవాబుపేట మండలం పరిధిలోనీ దయాపంతులపల్లి లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన వడ్ల రాఘవేందర్, మరికల్ గ్రామానికి చెందిన నీలి ప్రసాద్‌తోపరిచయం ఏర్పడి నీలిప్రసాద్ సొంతఅన్న నీలి వెంకటేష్ వడ్ల రాఘవేందర్‌కు మాయమాటలు చెప్పి ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగం ఇప్పిస్తానని 2020 సంవత్సరంలో రూ. 3 లక్షల 50వేల నగదును రాఘవేందర్‌తో తీసుకున్నాడు. కొన్ని రోజుల తర్వాత ఉద్యోగం ఏమైంది అనిఆరా తీయగా చాలాసార్లు తాండూరుకు చెందిన వీర మణెమ్మకు ఉద్యోగం కోసం డబ్బులు చెల్లించానని పదేపదే చాలాసార్లు నమ్మబలుకుతూ వచ్చాడు. ఇప్పటి వరకు కూడా ఇచ్చిన డబ్బు ఉద్యోగం రెండు రాకపోవడంతో మోసపోయానని తెలుసుకున్న బాధితుడు రాఘవేందర్ నవాబుపేట ఎస్సైకి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గద్వాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నరసింహులు ఎన్నిక

**గద్వాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** గద్వాల బార్ అసోసియేషన్ ఎన్నికలలో కావలి నర్సింహులు ప్యానల్ మంచి మెజార్టీతో ప్రధాన స్థానాలన్ని కైవసం చేసుకుంది. శుక్రవారం హోరాహురిగా సాగిన ఈ నూతన కార్యవర్గ ఎన్నికల్లో కావలి నరసింహులు అధ్యక్షుడిగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా ఎండి ఖాజా మహినుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా కె జయసింహ రెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీగా టి రామకృష్ణలు ఎన్నికయ్యారు. ఆలాగే జాయింట్ సెక్రటరీగా ఎన్ విజయకుమార్, కోశాధికారిగా డికె రాజు, మహిళ ప్రతినిధిగా పి మాధవిలత, కార్యవర్గ సభ్యులుగా అభినయ్ కార్గిల్ పటేల్, లక్ష్మి నారాయణరెడ్డి, ఎం.మధుసూదన్ బాబు, చుక్క నారాయణరెడ్డి, మోలా సాబ్, పి.శేషిరెడ్డి, టి.శివ ప్రియ, టి.తరుణ్ కుమార్, డి.వెంకట్రామిరెడ్డి, ఎం.వెంకటేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అడహక్ కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కావలి నరసింహులు మాట్లాడుతూ పూడూరు శివారులో కాకుండా గద్వాల శివారులోనే జిల్లా న్యాయస్థానం నిర్మాణం కోసం తమ కార్యవర్గం కృషి చేస్తుందని ఈ సందర్భంగా న్యాయవాదులకు హామీ ఇచ్చారు. పార్లమెంటు సభ్యురాలు డికె అరుణ తోపాటు ప్రధాన పార్టీలకు చెందిన పలువురు నేతలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ నేతలు నూతన కార్యవర్గ సభ్యులకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే

**నారాయణపేట టౌన్, ఏప్రిల్11 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం ఆశన్‌పల్లి గ్రామానికి చెందిననరేష్‌రెడ్డి గుండెపోటుతో మరణించగా ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి సందర్శించి భౌతిక కాయానికి పూలమాల వేసినివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అన్ని విధాలుగా వారికిఅండగా ఉంటామనిహామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట దామరగిద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రతి గ్రామంలో గ్రామ సంపార్క్ అభియాన్ కార్యక్రమం

**మహ్మదాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** మండల పరిధిలో శుక్రవారం బీజేపీ జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు గ్రామ సంపర్క అభియాన్ కార్యక్రమం మండలంలో బీజేపీ మండల అధ్యక్షులు ముస నరసింహ ఆధ్వర్యంలో సంగయ్ పల్లి గ్రామంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ సంగయ్ పల్లి తండాలో రేషన్ షాప్‌ను సందర్శించి పేదల కొరకు ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తున్న మోడీకి ధన్యవాదములు తెలుపుతూ మండల పరిధిలో 6 గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి ఓటు వేసి గ్రామాల్లో బీజేపీ పాలనా తేవాలని కోరారు. బీజేపీ జిల్లా నాయకులు కుర్వ కృష్ణ, పవన్ కుమార్, వెంకట్ రెడ్డిపల్లి, జయవర్ధన్‌రెడ్డి, కంచన్‌పల్లి, ఈశ్వర్, పెద్ద తాండ రమేష్, చావుదర్‌పల్లి అనురాధ, గదిరియల్ గ్రామాల్లో బీజేపీ బూత్ సభ్యులతో కలిసి రేషన్ షాప్‌లు, దేవాలయాల్లో స్వచ్ఛ భారత్ చేస్తు అంగన్ వాడి కేంద్రాలు సందర్శించడం జరిగింది.

## మహిళా సంఘాల బలోపేతానికి కృషి

మొదటి పేజీ తరువాయి భాగం..

పాటు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తామని, ఈ నెల 16 నుంచి ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ సమయం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉంటుందని, అప్లికేషన్స్ కొరకు వాటి సబ్మిషన్ కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు. ఆర్పీలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ సెంటర్ కోసం మున్సిపల్ కార్యాలయం లో ఉన్న మెప్మా భవనాన్ని ఆయన పరిశీలించారు. కంప్యూటర్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆరీ లకు సూచించారు. కంప్యూటర్ శిక్షణ తరగతులను త్వరలో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం..

రోజుకు ఎంతమంది ఓపి వస్తున్నారు ?సరాసరి 70 వస్తారని, ఇప్పటివరకు 35 ఓపి ఎంత మంది నమోదు ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఏమైనా మందులు కొరత ఉందా అని మందుల కొరత లేదని తెలిపారు. నమోదైన రోగులు ఎటువంటి ఆర్యోగ్య సమస్యలతో వస్తున్నారు అని కలెక్టర్ ఆరా తీశారు. ల్యాబ్‌ను పరిశీలించారు. ల్యాబ్ లో సేకరించిన శాంపిల్స్ ఎప్పటికప్పుడు టి హబ్‌కు పంపించాలని ఆదేశించారు.

